GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 64 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 06-11-2024 | పేజీలు : 3

## నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలి

### సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 5, హైదరాబాద్ :**

రాష్ట్రంలో కులగణనను ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో కులగణన సర్వే అభిప్రాయ సేకరణ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య ప్రజల నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్‌గాంధీ నేరుగా రాష్ట్రానికి రావడం గొప్ప విషయమని కొనియాడారు. కులగణన విషయంలో రాహుల్‌కు ఇచ్చిన మాట నెరవేర్చడమే తమ కర్తవ్యమని అన్నారు. కులగణన మాటల్లో కాదు.. చేతల్లో చూపాలన్నదే ఆయన ఆలోచన అని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలని సీఎం రేవంత్ కామెంట్ చేశారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. బీసీకు అందాల్సిన రిజర్వేషన్లు కులగణనతో అందిస్తామని స్పష్టం చేశారు. 2025లో చేపట్టబోయే జనగణనలో కులగణనను కూడా పరిగణలోకి తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

### 75 ప్రశ్నలు.. ఫొటోలు తీయరు, అడగరు

# నేటి నుండి కులగణన సర్వే




### 150 ఇళ్లకు ఒక పర్యవేక్షణాధికారి

**టి మీడియా, నవంబరు 5,హైదరాబాద్ బ్యూరో:**

కులగణన.. తెలంగాణలో ఇప్పుడిదో హాట్ టాపిక్. ఒకేఒక్క సర్వేతో కులాల లెక్క తేలుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అందుకు నవంబర్-6ను డేట్‌గా ఫిక్స్ చేసింది. అంటే రేపే. మూడువారాల పాటు సాగే ఈ ప్రక్రియకోసం 50వేలమందికి పైగా సిబ్బంది పనిచెయ్యబోతున్నారు. ప్రైమరీ స్కూళ్లకు ఒంటిపూట బడులను పెట్టి మరీ వేలాదిమంది ఉపాధ్యాయులను లెక్కలు తీసే పనికి వాడబోతోంది ప్రభుత్వం. ఈ మూడు వారాల్లో. సదరు సిబ్బంది ఏదో ఒకరోజు మీ ఇంటికొస్తారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సమగ్రంగా సేకరిస్తారు.ప్రతి 150 ఇళ్లకు ఒక పర్యవేక్షణాధికారి కూడా ఉంటారు. ప్రత్యేకంగా సర్వే కిట్లు ఉన్నాయి. 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలతో సమగ్ర సమాచారాన్ని తీసుకుంటారు. పార్ట్-1, పార్ట్-2 కింద ఎనిమిది పేజీల్లో ఈ సమాచారాన్ని పూరిస్తారు. మొదటి భాగం (పార్ట్-1)లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు తెలపాల్సి ఉంటుంది. పార్ట్-1లో మొత్తం 60 ప్రశ్నలు ఉంటాయి. రెండో భాగంలో ఆస్తులు, అప్పులు, ఇంటికి సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి.

#### ఈ విషయాలను గుర్తుపెట్టుకోండి..

ఈ సర్వేలో ప్రధాన ప్రశ్నలతోపాటు 19 ఉప ప్రశ్నలకు జవాబులు ఇవ్వాల్సి ఉంటుంది. సమగ్ర సర్వేకి వచ్చే సిబ్బంది మిమ్మల్నిగానీ, మీ కుటుంబీకులను గానీ ఫోటోలు తీయరు. అడగరు. ఎలాంటి ధృవీకరణ పత్రాలు తీసుకోరు. కుటుంబంలో అందరూ ఉండాల్సిన అవసరంలేదు. కుటుంబ యజమాని




అందుబాటులో ఉండి వివరాలు చెబితే సరిపోతుంది. ముందుగా జిల్లా, మండలం, పంచాయతీ, మున్సిపాలిటీ, వార్డ్ నంబర్, ఇంటి నంబర్ వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేస్తారు. కులం.. యజమాని.. కుటుంబ సబ్యులు.. విద్యార్హత, వృత్తి, వైవాహికస్థితి, వార్షికాదాయం, ఐదేళ్లలో తీసుకున్న రుణాలు, ఇంటి విస్తీర్ణం, సదుపాయాల లాంటి వివరాలను, భూమి వివరాలను సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సేకరిస్తారు.

#### వివరాలు ఎలా సేకరిస్తారంటే..

యజమాని వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, రిజర్వేషన్ల నుంచి పొందిన విద్యా, ఉద్యోగ ప్రయోజనాలు.. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాల పేర్లు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఈబీసీ సర్టిఫికెట్లు తీసుకున్నారా..? సంచార తెగకు చెందివారా కాదా..? అనే వివరాలను సర్వేలో నమోదు చేస్తారు. రాజకీయ నేపథ్యం, ప్రభుత్వ పదవులు, ఇతర దేశాలు, రాష్ట్రాలకు వలసలు.. ఉద్యోగాలు, వలస వెళ్లడానికి కారణాలు కూడా అడుగుతారు.

అంతేకాకుండా.. గత 5 ఏళ్లలో రుణాలు తీసుకుని ఉంటే.. ఏ అవసరం కోసం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి తీసుకున్నారు..? వంటి వివరాలు పార్ట్-2లో పొందుపరిచారు. కుటుంబ సభ్యులందరి మొత్తం స్థిర, చరాస్తులతో ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తారు. వ్యవసాయ భూములు ఉంటే.. ధరణి పాస్‌బుక్ నంబర్‌తో పాటు భూమి రకం, నీటిపారుదల వనరు, కౌలు సాగుభూమి తదితర వివరాలను సేకరిస్తారు. చివరగా ఎన్యుమరేటర్‌కు అందించిన సమాచారం నిజమని ప్రకటిస్తూ కుటుంబ యజమాని సంతకం చేయాల్సి ఉంటుంది.

#### బీసీలకు రిజర్వేషన్లు లో భాగంగా.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చింది..కాంగ్రెస్ పార్టీ. కులగణన చేస్తామంటూ తన మేనిఫెస్టోలో కూడా ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో తీర్మానం చేయడమే గాక, కులగణనకు 150 కోట్లరూపాయలు కేటాయిస్తూ జీవోకూడా జారీ చేసింది రేవంత్ సర్కారు. ఈ సర్వేతో పెనుమార్పులొస్తాయని ప్రభుత్వం చెబుతుంటే..విపక్షాలు మాత్రం పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వే ఎలా సాగబోతోంది? చివరికేం తేలబోతోంది? అన్నది పక్కన పెడితే సర్వే నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాక ఆసక్తికరంగా మారింది.

## మన దేశంలో నే అసమానతలు ఎక్కువ

- అందుకే కులగణన చేస్తున్నాం
- హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ





**టి మీడియా, నవంబరు 5,హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి, గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కులగణన సంప్రదింపుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నడానికి వచ్చిన రాహుల్ గాంధీ కేంద్ర న ర్కా ర పై మండిపడ్డారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "భారత దేశంలో కుల వ్యవస్థ చాల బలంగా ఉంది. అగ్రకులాలకు ఎప్పుడూ కులవ్యవస్థ కనిపించదు.కుల గణన ద్వారా నష్టం జరగకుండా చూడవచ్చు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉంది. రాజకీయ, న్యాయ వ్యవస్థలో కూడా కులం ఉంది. కుల వ్యవస్థ వలన కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తుంది. ఎంత మంది బీసీలు, ఓబీసీలు, ఎస్సీ, ఎస్టీలు.. జ్యూడిషియల్ వ్యవస్థ, పాలన వ్యవస్థ లో ఉన్నారో తేలాలి. కులవ్యవస్థ వల్ల లబ్ధిపొందే వారే కులగణనను వ్యతిరేకిస్తున్నారు.కులవ్యవస్థ గురించి మోదీ నోరు విప్పడం లేదు. ఎంత మంది ఎస్సీలు, ఎస్టీలు కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారో తేలాలి. అందుకే కులగణన జరగాలని కోరుతున్నాం. 50 శాతం రిజర్వేషన్ల మార్క్ ను ఎత్తేస్తాం. తెలంగాణలో కులగణన చేపట్టడం సంతోషంగా ఉంది. తెలంగాణ నాయకత్వాన్ని నేను అభినంధిస్తున్నా. కులగణన ద్వారా భవిష్యత్ తరాల అభివృద్ధికి బాటలు వేయొచ్చు" అని రాహుల్ గాంధీ అన్నారు.ప్రపంచంతో పోలిస్తే.. మన దేశంలో నే అసమానతలు ఎక్కువ ఉన్నాయి. టైటానిక్ పడవ ను తయారు చేసిన వాళ్లు ఈ పడవ ప్రపంచంలోనే అత్యంత పెద్దది.. ఇది ఎన్నటికీ మునిగిపోదు అనుకున్నారు. కానీ సముద్రంలో ఒక మంచు కొండను ఢీ కొని 20 నిమిషాల్లో మునిగిపోయింది.ఎందుకు అంటే సముద్రంలో ఆ మంచు కొండ 10 శాతం మాత్రమే బయటకు కనిపించింది. అలాగే, నేడు సమాజంలో కుల వివక్ష కూడా లోతుగా బలంగా ఉంది. దేశంలో కుల వివక్ష అనుభవించే వాళ్లకు ఆ బాధ తెలుస్తుంది. కులగణన చేస్తే ఏ కులం వాళ్లు ఎంత మంది ఉన్నారు?ఎవరు పేదలు, ఎవరికి ఏముంది? అని తెలుసుకోవాలి. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారు. దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా? తెలంగాణలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయం" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ.. "నేను 2013 నుంచి కాంగ్రెస్ వ్యతిరేకిని, కానీ, రాహుల్ గాంధీని కలిసిన తర్వాత నా అభిప్రాయం మార్చుకున్నాను. దేశ వ్యాప్తంగా కులగణన జరపాలి. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది" అని చెప్పారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ%ొ% కులగణన చేస్తామని మ్యానిఫెస్టోలో చెప్పాం. ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నాం.కులగణన కోసం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఫీల్డ్ స్టడీ చేశాం. లోకల్ బాడీ ఎన్నికల్లో జనాభా లెక్కల ప్రకారం బీసీల రిజర్వేషన్ పెంచుతున్నాం. దేశ జనాభా లెక్కలు చేసిన తర్వాతనే రాజకవర్గాల రిజర్వేషన్ చేయాలి" అని అన్నారు.కులగణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. డుతూ.. దేశం ఆర్థికంగా బలంగా ఎదగాలంటే కుల వివక్ష ఉండకూడదని రాహుల్ గాంధీ అన్నారు. జాతీయ స్థాయిలో కుల గణన చేపడతామని పార్లమెంట్ సాక్షిగా చెప్పిటన్టు గుర్తు చేశారు. వాస్తవాలు బయటకు రాకూడదనుకునే వారే కుల గణనను అడ్డుకుంటారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.దేశంలో కుల వివక్ష ఉందని, అది అగ్రకులాలకు ఎప్పుడూ కనిపించదని తెలిపారు. ఇదే విషయం తాను చెబితే దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తారని వ్యాఖ్యానించారు. అందులో నిజాన్ని పరిశీలించాలని, వాస్తవాలను అన్వేషిస్తూ ముందుకు వెళ్లాలని రాహుల్ కోరారు.

## టెక్ రంగంలో.. బెస్ట్‌గా నిలుద్దాం

### ఐటీ, డ్రోన్,పాలసీపై సీఎం సమీక్ష



**టీ మీడియా, నవంబర్ 5,అమరావతి :**

మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక రంగంలో మార్పులు రావాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీని ఏఐకి హబ్‌గా మార్చాలనే ఉద్దేశంతో పలు పాలసీల్లో మార్పులు తీసుకువస్తున్నట్టు చెప్పారు. ఐటీ, డ్రోన్, సెమీకండక్టర్ పాలసీలపై సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.. ఈ సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. డ్రోన్ పరిశ్రమలు స్థాపించే వారికి గమ్యంగా అనంతపురం ఉండాలని అన్నారు. సెమీ కండక్టర్ల హైబ్‌గా శ్రీ సిటీని మార్చాలని అధికారులకు సీఎం సూచించారు.. ఇక ఐటీ రాజధానిగా విశాఖను తీర్చిదిద్దాలని అన్నారు.

## పర్యటనలో పవన్ కు సమస్యల వెల్లువ

- విన్న ఉప ముఖ్యమంత్రి
- ప్రతి చోట ప్రజలతో మమేకం
- నేనున్నా అంటూ హామీ

**టీ మీడియా, నవంబర్ 5, పిఠాపురం :**నియోకవర్గ పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలతో మమేకమయ్యారు. ఒక రోజుల పర్యటనలో ఆద్యంతం ప్రజా సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ.. పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు జనసేనాని .. ప్రతి అడుగులో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ, సమస్య ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి బాధితులకు భరోసా నింపుతూ పిఠాపురం నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి పర్యటన సాగింది. ఆయన రాక విషయం తెలుసుకుని ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు రోడ్ల వెంట బారులు తీరారు. పిఠాపురం, యు.కొత్తపల్లి మధ్య ప్రజలు తమ గ్రామాల సమస్యలు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తన దృష్టికి వచ్చిన



సమస్యలపై దృష్టి సారించి తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

#### ప్రమాదంలో కాళ్లుపోయాయి.

పిఠాపురం టీటీడీ కళ్యాణ మండపం వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వెళ్లిన సమయంలో శ్రీ అబ్రహం అనే దివ్యాంగుడు కలిసి, గోడ కూలిన ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయానని, సదరం సర్టిఫికెట్ ఆలస్యం కావడం వల్ల గత ప్రభుత్వంలో బీమా ఇవ్వలేదని. అదే ప్రమాదంలో చనిపోయిన ఇరువురికీ బీమా వర్తింప చేశారని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా తనకు

మిగతా 3లో..

## గ్రామీణ బ్యాంకుల విలీనం

### సంఖ్య43 నుంచి 28కి తగ్గనుంది

**టీ మీడియా, నవంబర్ 5, ఢిల్లీ :**

దేశంలో పలు బ్యాంకులు విలీనమవుతున్నాయి. ఖర్చులను నియంత్రించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలోని పలు బ్యాంకులను విలీనం చేసే ప్రక్రియను కొనసాగిస్తోంది.




తాజాగా గ్రామీణ బ్యాంకులను కూడా విలీనం చేయాలని భావిస్తోంది. ఇప్పటికే దశల వారీగా ఈ ప్రక్రియను చేపట్టగా, ఇప్పుడు నాలుగో దశ చేపట్టేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ ప్రక్రియతో గ్రామీణ బ్యాంకుల సంఖ్య 43 నుంచి 28కి తగ్గనుంది. ఇందుకు సంబంధించి కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)తో సంప్రదించి తదుపరి దీని కోసం బ్లూప్రింట్ తయారు చేస్తారు. నవంబర్ 20లోగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్పాన్సర్ బ్యాంకుల అధిపతుల నుండి ఓపినియన్ కోరింది. ఇప్పటికే మూడు దశల విలీనం ద్వారా 2020-21 నాటికి అటువంటి సంస్థల సంఖ్య 196 నుండి 43కి తగ్గింది. ఇప్పుడు 28కి చేరనుంది. భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న సుమారు 15 ఆర్‌ఆర్‌బీలు విలీనం కానున్నాయి.

మిగతా 3లో..

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

- పుట్టల వద్ద బారులు తీరిన భక్తులు




**టి మీడియా, నవంబరు 5,హైదరాబాద్ బ్యూరో:**

కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగగా జరుపుకుంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి పూజలను చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక చెట్టును, పుట్టను, రాయిని, నదులను, పశు పక్ష్యాదుల సహా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారు. నాగుల చవితికి పుట్టకు నూలు చుట్టి పూజ లు చేస్తారు.పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండా నాగు పాము పుట్టల వద్ద స్థానిక దేవాలయాల వద్ద సుబ్రహ్మణ్య స్వామీ ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. పలు శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వద్ద నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోయటానికి ఉదయం నుండి బారులు తీరారు. పుట్టకు పూజలు చేసి పాలు పోసి తమని చల్లా చూడమంటూ నాగదేవతను వేసుకుంటున్నారు.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో నాగుల చవితి వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి తెల్లవారుజాము నుండే పుట్టలో పాలు పోసేందుకు మహిళలు తరలివచ్చారు. నాగదేవత విగ్రహంపై పాలు పోసి, మొక్కలు చెల్లించుకుంటున్నారు. పుట్టపై దీపం వెలిగించి, పూలు, పండ్లు పెట్టి నాగేంద్రుడి కృపాకటాక్షాలు తమపై ఉండాలని పుట్ట మట్టి బొట్టు పెట్టుకొని పూజలు నిర్వహించారు భక్తులు.పలు జిల్లాలోని ప్రజలు తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సిద్దేశ్వరాలయం, వేయి స్తంభాల గుడి, రామప్ప, కాళేశ్వరం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు మహిళ భక్తులు.

# ప్రజలకు పారదర్శక సేవలందించాలి

- తెలంగాణ డిజిపి
- పోలీసు ఉన్నతాధికారులతో నేర సమీక్ష

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం డిజిపి కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి దృశ్య నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసులవివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని




చేయాలన్నారు.
దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు డిసిఆర్బి ఎస్సై , రవి ప్రకాష్, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోర్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# విలేకరి హత్య

- మాజీ మంత్రికి బెయిల్ నిరాకరణ

**టి మీడియా, నవంబరు 5,అమరావతి :**
వైసిపి నేత , మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బయిల్ పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఐదేళ్ల క్రితం జరిగిన ఆంధ్రజ్యోతి విలేకరి హత్య కేసులో తుని రూరల్ పోలీసులు రాజాపై కేసు నమోదు చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. వివరాలలోకి వెళితే తుని నియోజకవర్గం తొండంగి మండల ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న కాతా సత్యనారాయణ (47).. 2019 అక్టోబరు 15న రాత్రి 7 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై ఎస్.అన్నవరంలోని ఇంటికి వెళ్తున్నారు. అక్కడి లక్ష్మీదేవి చెరువుగట్టుపై కొందరు అడ్డగించి కత్తులతో నరికి చంపారు. హత్యకు దాడిశెట్టి రాజా సూత్రధారి అనేది మృతుని కుటుంబీకుల ఆరోపణ. వారి ఫిర్యాదుతో తుని రూరల్ పోలీసులు కేసు నమోదుచేశారు. దాడిశెట్టి సహా ఆరుగురిని నిందితులుగా చేర్చారు. రాజా మంత్రి అయ్యాక దర్యాప్తు ముందుకు సాగలేదు. 2023లో ఛార్జిషీటులో ఆయన పేరు తప్పించారు. నిందితులను శిక్షించాలంటూ సత్యనారాయణ సోదరుడు, న్యాయవాది కాతా గోపాలకృష్ణ పోరాడారు. రాజాపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్హెచ్ఆర్సీతో పాటు.. హైకోర్టును ఆశ్రయించారు. తుని నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర వచ్చినప్పుడు నారా లోకేశ్ను కలిసి న్యాయం చేయాలని విన్నవించారు. కూటమి ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని లోకేశ్ అప్పట్లో భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో దాడిశెట్టి రాజాపై పోలీసులు కేసు నమోదు చేశారు. తిరిగి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే దాడిశెట్టి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఇరు వర్గాల వాదలను విన్న హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.



# ఆత్మకూరులో ఫ్లెక్సీల హెూరు... జోరు

**టీ మీడియా, నవంబర్ 5 ,ఆత్మకూరు :**
తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి అలంకరణ ఆభరణాల ఊరేగింపు రేపు వనపర్తి జిల్లా ఆత్మకూరు ఎస్బిఐ బ్యాంకు నుంచి వేలాది మంది భక్తుల మధ్య ఊరేగింపుగా కురుమూర్తి గుట్టపై కాంచన గుహలో కొలువుదీరిన కురుమూర్తి రాయుడికి సమర్పించనున్నారు, ఈ నేపథ్యంలో ఆత్మకూరు ఎస్బిఐ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో గత వారం రోజుల ముందు నుంచే వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా ఫ్లెక్సీలతో పట్టణాన్ని ముంచేత్తారు బ్యాంకు పరిసరాల్లో ఉన్న ఇరువైపుల రహదారుల గుండా బ్యాంకు చుట్టూ తమ అభిమాన నాయకుల ఫోటోలు పెట్టి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో రహదారి మొత్తం ఫ్లెక్సీ తోరణాలతో రద్దీగా మారింది. ఎప్పుడు లేని విధంగా ఈసారి భారీ స్థాయిలో ఫ్లెక్సీలు వెల్లడంతో ప్రయాణికుల రాకపోకల సైతం ఇబ్బందిగా మారిందని చెప్పవచ్చు..



# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**టీ మీడియా, నవంబర్ 5, ఆత్మకూర్:**
వనపర్తి జిల్లాలోని అమరచింత, ఆత్మకూరు మండల కేంద్రాలలో వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి సి హనుమంతు గ కోరారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రవేట్ మిల్లర్లు వ్యాపారస్తులు క్వింటాలు వడ్లను 2300 రులు కొన్న వ్యాపారస్తులు తేమశాతం పేరుతో 2000 వేలు,2100 రులుకు ఇష్టారాజ్యంగా కొంటు రైతుల్ని నష్టపరుస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులు వడ్లను మార్కెట్కు తీసుకొస్తే క్వింటాల్కు 2300౦500 అదనంగా బోనస్ కలిపి 2800 రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. వెంటనే వరికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా వడ్లను కొనుగోలు చేయాలని, అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాంమని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు జిల్లా కార్యదర్శి సి హనుమంతు మండల కార్యదర్శి,కే రాజన్న,పట్టణ కార్యదర్శి సామ్యూల్, పట్టణ కమిటీ సభ్యులు జిలాని , రామచందర్జి లు పాల్గొన్నారు






# అసెంబ్లీ కోఆర్డినేటర్ గా ఎమ్మెల్యే

**టీ మీడియా, నవంబర్ 5, మక్తల్ :**
మహారాష్ట్ర అసెంబ్లీ 2024 ఎన్నికలకు గాను ఏఐసీసీ అధ్వర్యంలో నాందేడ్ జిల్లా దెగ్లూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కోఆర్డినేటర్ మక్తల్ ఎమ్మెల్యే డా" వాకిటి శ్రీహరి నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన రవీంద్ర వసంత్ రావ్ చౌహాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాందేడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న నాందేడ్ జిల్లా ఎన్నికల ఇంఛార్జి సురేష్ షేత్కర్ జహీరాబాద్ ఎంపి, మక్తల్ ఎమ్మెల్యే డా వాకిటి శ్రీహరి , మాజీ మంత్రి బి బి సావన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కబడ్డీకి ఎంపికైన రేడియంట్ విద్యార్థులు

**టీ మీడియా ,నవంబర్ 5 ,మక్తల్:**
మహబూబ్ నగర్ జోనల్ స్థాయి సంబందించిన 68వ %ూ+ఖీ% కబడ్డీ అండర్ 14 బాలుర విభాగంలో జరిగిన టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ లో రేడియంట్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు హరీష్, విశాల్ స్టేట్ లెవెల్ కబడ్డీ టీంకు సెలెక్ట్ కావడం జరిగింది. విద్యార్థుల ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి , ప్రిన్సిపాల్ బాల్ రాజ్ రెడ్డి , డైరెక్టర్ బాల్ రెడ్డి ,ఫిసికల్ డైరెక్టర్ భీంరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించడం జరిగింది.



# నూతన ఎస్సై కి ఘన సన్మానం

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి టౌన్ ఎస్ఐ నూతనంగా హరి ప్రసాద్ కి వనపర్తి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ వనపర్తిలో శాంతి భద్రతలు చూడవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ బిజెపి కౌన్సిలర్ అలివేలమ్మ, వనపర్తి సోషల్ మీడియా ఇన్ఛార్జ్ విజయసాగర్, వనపర్తి ప్రధాన కార్యదర్శి రాయన్నసాగర్, ఉపాధ్యక్షులు శివ , దళిత మోర్చా ఉపాధ్యక్షుడు నరసింహ, కొండన్న పాల్గొనడం జరిగింది.



# సదర్ సయ్యాటకు ఆహ్వానం పలికిన యాదవ సంఘం నాయకులు

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాకేంద్రంలోని పోలిటెక్నిక్ కళాశాల మైదానంలో నవంబర్ 9 శనివారం ఏర్వ -యాదవుల ఆధ్వర్యంలో నిర్వహించబోయే యాదవ సదర్ సయ్యాట కార్యక్రమానికి హాజరు కావాలని వనపర్తి పట్టణ ఎర్వ యాదవ సంఘం తరుపున నాయకులు సంతోష కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని సాధారంగా ఆహ్వానించారు.



# నూతనంగా ఎలక్ట్రిషన్ సంఘం ఎంపిక

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చీర్ల గోవర్ధన్ సాగర్ , ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నాగరాజుకి యూత్ సభ్యులు శాలువాతో సన్మానం చేసి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ సంఘం సభ్యుల సమస్యలపై వారి స్థితిగతులపై తెలుసుకొని సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ సంగం యూత్ సభ్యులు చర్లపల్లి తేజ, నాగరాజ్, బాలు,శివ, సురేష్, టబు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థులు

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
ఈనెల 29న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాలురు, బాలికల సెలక్షన్లలో పాల్గొని పెద్దమందడి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రవళిక, 9వ తరగతి చదువుతున్న సోనీ, సోమేశ్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న, ఫిజికల్ డైరెక్టర్ మన్యం యాదవ్ తెలిపారు. వీరిలో సోమేశ్ నవంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటాడు. ప్రవళిక, సోనీ త్వరలో నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు . ఎంపికైన విద్యార్థులను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# హామీలను విస్మరించిన కాంగ్రెస్

- బిజెపి కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 4, ఆత్మకూరు:**
ఆత్మకూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ అథిగృహంలో ఆత్మకూరు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ అద్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో వరి కొనుగోలుకేంద్రాలు ఎందుకు ప్రారంబించలేదని, ఆత్మకూరు లోని మునిసిపాలిటీలో రోడ్ మధ్యలో ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ దీపాలను ఎందుకు ప్రాంభించలేదని, ఆత్మకూరు పట్టణాన్ని ఎందుకు రెవిన్యూ డివిజన్ చేయలేదని, ఆత్మకూరు చెరువును మినీ ట్యాంకుబండ్ గా తీర్చిదిద్దుతా అని చెప్పి ఎందుకు ఆ ఊసే ఎత్తట్లేదని, వంద పడకల దవాఖానా ఏమైంది? బస్టాండ్ పునర్నిర్మాణ మేమైంది? రోడ్ మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలు మీ కార్యకర్తల ఫ్లెక్సీలు పెట్టడానికే పనికి వస్తున్నాయాని ప్రశ్నల వర్షం కురిపించారు. ఆత్మకూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ ఫ్లెక్సీల మీద ఉన్న ద్యాస, మీరు ఇచ్చిన 6 గ్యారంటీలు, 66 హామీలమీద ఎందుకు లేదని ప్రశ్నించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చెయయట్లేదని,వరి మద్దతు ధర 500/- ఏమైంది అని మక్తల్ శాసన సభ్యులగారిని ప్రశ్నిస్తూ, రైతుల జీవితాలతో అడుకుంటే రాబోయే రోజులల్లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఎదురు దాడి చేస్తాయని ఈసంధర్భముగా గుర్తు చేసారు. కార్యక్రమంలో అశ్వనీకుమార్, తమ్మలి విజయ్ , అనిలుగౌడ్ ,బాలకృష్ణ , ఆంజనేయులు ముదిరాజ్ , సురేష్ , ఆనంద్ ,సమ్మద్ ,కోస్గి నాగేశ్వర్ రెడ్డి ,బాలకిష్టాపూర్ మాసన్న ,సుభాష్ నాయక్ ,సద్దలి వెంకట్రాములు ,బోరెల్లి రాము తది తరులు పాల్గొన్నారు.



# కురుమూర్తి స్వామికి అలంకరణ ఉత్సవం

**టీ మీడియా ,నవంబర్ 5 ,ఆత్మకూర్ :**
తెలంగాణలో పేదల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన ఘట్టాలలో అలంకరణోత్సవం ఆభరణాల ఊరేగింపు. రేపు ఆత్మకూరు ఎస్బిఐ లో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలను ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగుతుంది. ఎస్బిఐ బ్యాంకులో ప్రత్యేక పూజలు అందుకొని గాడి వంశస్థులు తలపై ఆభరణాలు పెట్టుకొని డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా వెళ్తారు. ఆత్మకూరు నుండి మదనాపురం మండలం కొత్తపల్లి దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మపూర్కు చేరుస్తారు. అక్కడ ముఖ్యర వంశస్తులైన రాజా సోంభుపాల్ స్వగృహంలో ప్రత్యేక పూజలు అనంతరం భారీ ఊరేగింపుగా వచ్చి కురుమూర్తి కొండలకు చేర్చుతారు. అక్కడ ఆభరణాలను లెక్కించి అర్చకులకు అందజేస్తారు. ముక్కెర వంశ సంస్థానా దిశలైన చేయించినటువంటి 45 రకాల బంగారు వెండి ఆభరణాలు, శ్రీదేవి భూదేవి సమేతంగా కురుమూర్తి రాయుడికి అలంకరిస్తారు. వజ్ర వైడూర్యాలు మరకత మాణిక్యాలు పొదిగిన బంగారు కిరీటం, అభయస్థాలు,శంకు చక్రాలు,బంగారు పాదాలు, బంగారు మొలతాడు, భోజనం కిరీటాలు, పచ్చల హారం,చంద్రవంక ముత్యాల హారం, కెంపులు పుష్పరాగాలు, స్పటిక హారం మకర కుందనాలు, కంట హారం కోరమీసాలు, చంద్రవంక పుష్పరాగ హారం, బంగారు కొప్పెన, అమ్మవారి మంగళ సూత్రాలు, ముక్కుపుడక తదితర బంగారు ఆభరణాలు స్వామి,, అమ్మవార్లకు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాలు జరిగే వరకు ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేశామని ఇదివరకే పోలీసులు తెలియజేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు





# ఏళ్ల నిరీక్షణ ప్రజా వాణితో సాకారం

- ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారు పిచ్చయ్య

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
46 ఏళ్ల నుంచి ఒక ఎకరం సాగు భూమి పట్టాదారు పుస్తకం కోసం ఎదురు చూస్తున్న కొమ్మన బోయిన పిచ్చయ్య నిరీక్షణ ముఖ్యమంత్రి ప్రజావాణితో సాకారమైంది. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన కొమ్మనబోయిన పిచ్చయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యకు ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ జిల్లా నక్రేకల్ అసెంబ్లీ నియోజకవర్గం కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన పిచ్చయ్య ఒక ఎకరం భూమి పట్టాదారు పాసుపుస్తకం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లోనే భూమి పాస్ పుస్తకం చేతికి అందింది. 1978లో అందిన ఒక ఎకరం భూమి పట్టా సర్వే నెంబర్ 215/3 కి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం కోసం పిచ్చయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి విషయం తెలుసుకున్న పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం కోసం గత జూలై నెలలో దరఖాస్తు చేసుకున్నారు. వంద రోజుల్లోనే భూమి పట్టాదారు పాసు పుస్తకం చేతికి అందింది అని పిచ్చయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఇద్దరు కుమారులు నరసింహ, స్వామి యాదవ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చిన్నారెడ్డి, దివ్య చేతుల మీదుగా పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం తీసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ భరోసా కల్పిస్తోందని పిచ్చయ్య అన్నారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**టీ మీడియా ,నవంబర్ 5 ,పెద్ద దోర్నాల:**
పెద్ద దోర్నాల. మండలం లోని నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లో సాగుచేసిన మినుము, మిరప, జొన్న పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. అలాగే పి .ఎం. ఎఫ్. బి. వై పథకం కింద శనగ, మినుము, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు పంటల భీమా పథకం రబీ 2024 కింద రైతులు ప్రీమియం ను చెల్లించాలని తెలిపారు. ప్రీమియం చెల్లించడానికి 15 ఆఖరు కావున రైతులందరు తప్పనిసరిగా ఈ పథకం ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ. ఈ. ఓ. చైతన్య కుమార్, ఏ.పీ. సీ. ఎన్. ఎఫ్. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో కటికనపల్లి వాసి మృతి

**టీ మీడియా, నవంబర్ 5,ధర్మారం :**
మండలం కటికేనపల్లి గ్రామానికి చెందిన పెసరి స్వామి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా అటు వైపు నుండి వస్తున్న కారు ప్రమాదంలో స్వామి మరణించాడు. కాగా మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వామి మృతితో కుటుంబ రోధనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

- కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్

**టీ మీడియా, నవంబర్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 32 వార్డులో ఉన్న వార్డు సమస్యలు పరిష్కరించాలని ఎలక్ట్రికల్ ఏఈ రాజ గౌడ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కేడీఅర్ 32వ వార్డులో ఎక్కువ పార్కులు ఉన్న వార్డు పార్కుల వెంట రోడ్డు వెంట చెట్ల కొమ్మలు వైర్లకు తాగి కరెంటు ట్రిప్పు అవుతున్నది. ఎన్నోసార్లు చెప్పిన కూడా ఇవాళ రేపు చెప్పే వాళ్ళు మంగళవారం ఏఈకి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినది. వార్డు సమస్యలు చాలా ఉన్నాయి. కరెంటు పోల్స్ త్రీఫేస్ లైన్ కొంత ఉన్నది. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో చేస్తాను అని చెప్పడం జరిగినది.



# సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

**టీ మీడియా, నవంబర్ 5, జన్నారం:**
జన్నారం మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో శశికళ తెలిపారు. జన్నారం మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు 33 గ్రామాలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లోకెల్లా 17,392 ఇళ్లు ఉండగా.. 52,883 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో సర్వే చేసేందుకు మొత్తం 12 మంది సూపర్వైజర్లను కేటాయించారు. 123 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి ఫీల్డ్ సర్వే చేసి, కులం, మతం, ఆదాయం, ప్రస్తుత సామాజిక పరిస్థితులను రికార్డు చేస్తారని అన్నారు. సర్వే చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. సర్వేకు వచ్చిన సిబ్బందికి సరైన సమాధానాలు, ఆధారాలు చూపిస్తూ సర్వేకు సహకరించాలన్నారు. సమగ్ర సర్వేను పూర్తిస్థాయిలో సంపూర్ణం చేయడానికి సహకరించాలని కోరారు.



# ముత్తాపురంలో పశువైద్య శిబిరం

**టీ మీడియా, నవంబర్ 5, గుండాల**
పశుగణాభివృద్ధి సంస్థ వైరా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో గల గుండాల మండలం సాయనపల్లి గోపాలమిత్ర కేంద్రం పరిధిలో ముత్తాపురం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ ముక్తి సత్యం మంగళవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో మండల పశు వైద్య అధికారి డా.సురేష్, బోడు పశువైద్యాధికారి డా.సతీష్ పశువులను పరీక్షించి గర్భకోశ వ్యాధిగ్రస్త పశువులకు చికిత్స అందించారు. పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్, గోపాలమిత్రాలు నరేష్, కృష్ణమూర్తి, అన్వేష్, మంగీలాల్, రోజా, సిబ్బంది కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే కులగణన

- ఉప ముఖ్యమంత్రి భట్టి భట్టి విక్రమార్క




**టీ మీడియా, నవంబర్ 5, హైదరాబాద్ :**
కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రియనేత రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర చేసిన సమయంలో దేశంలోని వనరులు, సంపద సమాన స్థాయిలో అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కుల గణన జరిగితేనే అందరికీ న్యాయం జరుగుతుందని గుర్తించారని అన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..ఆయన ఆలోచనలకు అనుగుణంగానే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేయాలని నిర్ణయించామన్నారు.. దీనికి అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు యావత్ క్యాబినెట్ ఈ అంశంపై పనిచేయడం ప్రారంభించిందని తెలిపారు . కుల గణనపై శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించి%ా% ఆ తర్వాత తీర్మానాన్ని జీవో గా మార్చి.. ప్రణాళికా శాఖ ద్వారా సమాజం ముందు పెట్టామని తెలిపారు.కుల గణన సర్వేలో సమాజంలోని అన్ని వర్గాలను పొందుపరచాలని, అందుకు వారిని ఏ ప్రశ్నలు అడగాలి, ఈ సమాచారం సేకరించాలి వంటి అంశాలు తెలుసుకునేందుకు నేడు రాహుల్ గాంధీ తెలంగాణ సమాజంలోని మేధావులు, సామాజికవేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు.కుల గణన అంశంపై గాంధీభవన్లో ఇప్పటికే కీలక నేతలతో సమాలోచనలు జరిపామని చెప్పారు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీలు సమావేశమై సమాచారం సేకరించారని తెలిపారు . ఈ ప్రక్రియలో భాగంగా మేధావులను పిలిచి వారి సలహాలు సూచనలు తీసుకొని, రాహుల్ గాంధీ ఆలోచనలు తెలుసుకొని కుల గణన సర్వేలో ప్రశ్నలు పొందుపరిచి సమగ్ర సమాచారం సేకరిస్తామన్నారు.

# పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు: కలెక్టర్



**టీ మీడియా, నవంబర్ 5, ధర్మారం :**
రైతులవద్ధ నుంచి మద్దతు ధరపై పూర్తి స్థాయిలో వారి ధాన్యం కొనుగోలు చేస్తామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజు వీస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం తరలింపుకు ఇబ్బందులు లేకుండా వాహనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని దొంగతుర్తి, ధర్మారం, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అధికారులు కోతల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, హార్వెస్టర్ల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే సంబంధిత మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని, ధాన్యం తరలింపులో ఎక్కడ వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి....

# పర్యటనలో పవన్ కు సమస్యల వెల్లువ

న్యాయం జరగలేదని తన గోడు వెళ్లబోసుకున్నారు. శ్రీ అబ్రహం సమస్య పరిష్కరించాలని వెంటనే అధికారులకు సూచించారు.

**రాములోరి భూములకు రక్షణ కల్పించండి**



700 సంవత్సరాల చరిత్ర కలిగిన గోరస శ్రీ సీతారామస్వామి ఆలయానికి చెందిన 40 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఆలయ భూములు ఆక్రమించుకున్న వారంతా సిండికేట్ గా మారి దోచుకుంటున్నారంటూ ఆ గ్రామానికి చెందిన పలువురు పిఠాపురం, యు.కొత్తపల్లి మధ్య మార్గంలో వినతిపత్రం ఇచ్చారు. సీతారామస్వామి వారి భూములకు రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్ వెంటనే దాని సంగతి చూడాలని ఆదేశించారు.
నవ కంద్రవాడ గ్రామ సర్పంచ్ బి. సురేష్ తమ గ్రామంలో డ్రెయినేజ్, రహదారి సమస్యలను ఉప ముఖ్యమంత్రికి విన్నవించారు. గ్రామంలో జీర్ణావస్థకు చేరుకున్న రామాలయాల పునర్నిర్మాణం అంశాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎండవల్లి జంక్షన్ సమీపంలోని వాకతిప్ప కాలనీ వాసులు తాగు నీటి సమస్యతో తాము పడుతున్న ఇబ్బందులను ఉపముఖ్యమంత్రికి వివరించారు. తగిన చర్యలకు పవన్ వెంటనే అధికారులకు సిపార్స్ చేశారు.

**రథాలపేట కాలనీలో పర్యటన**
పిఠాపురం రైల్వే అండర్ పాస్ సమీపంలోని రథాలపేట రైల్వే ట్రాక్ పక్కన ఉన్న కాలనీ వాసులు తమ ప్రాంతంలో పారిశుధ్యం, రంగు మారిన రక్షిత మంచినీటి సరఫరా అంశాలను విన్నవించడంతో, వెంటనే వాహనం నుంచి దిగి వెళ్లి రథాలపేట కాలనీలో పారిశుధ్యం, రక్షిత మంచి నీటి సరఫరా తీరుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాల సమస్యను కాలనీ వాసులు చెప్పడంతో, రథాలపేట కాలనీ వాసుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా కాలనీకి చెందిన మహేందర్ ఇటీవల నాలుగో అంతస్తు భవనం నుంచి పడి తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకుని అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదే సెంటర్ లో విద్యార్థులు తమ పాఠశాలకు ఆట స్థలం కావాలని కోరారు.గొల్లప్రోలు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు తారుమారుపిఠాపురం పట్టణంలోని యానాదుల కాలనీ వద్ద కాలువపై ప్రమాదకరంగా ఉన్న సిమెంటు బల్ల వంతెన స్థానంలో శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరడంతో, త్వరలో అందరి సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీ కుమారి గంగాధర్ గొల్లప్రోలు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డుల తారుమారు చేశారని ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకులకు అనుకూలంగా రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ, సర్వే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చర్యలకు ఆదేశించారు పవన్..

# గ్రామీణ బ్యాంకుల విలీనం

ఇందులో ఏపీకి చెందిన 4 బ్యాంకులు ఉండగా, యూపీ 3, పశ్చిమ బెంగాల్ 3, బీహార్, మధ్యప్రదేశ్, జమ్మూ, గుజరాత్, రాజస్థాన్, ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రెండేసి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ విలీన ప్రక్రియ అప్పులు, ఆస్తుల సర్దుబాటుకు లోబడి జరుగుతుంది. ఒకే రాష్ట్రం- ఒకే ఆర్ఆర్బీ వల్ల ఆయా బ్యాంకుల పనితీరు మెరుగవుతుందని చెబుతోంది. ఇందుకు సంబంధించి ప్రస్తుతం నాబార్డ్తో చర్చలు కొనసాగుతున్నాయని అధికారుల ద్వారా సమాచారం.

**ఆర్ఆర్బీలో కేంద్రానికి 50 శాతం వాటా**
ఈ బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వారికి రుణాలు, ఇతర సౌకర్యాలను అందించే లక్ష్యంతో %==దీ% చట్టం, 1976 కింద ఏర్పాటు చేశారు. ఈ చట్టం 2015లో సవరించారు. దీని ప్రకారం అటువంటి బ్యాంకులు కేంద్ర, రాష్ట్ర బ్యాంకుల నుండి కాకుండా ఇతర వనరుల నుండి మూలధనాన్ని సేకరించేందుకు అనుమతించింది.




# ఇక నుంచి హెల్మెట్ తప్పనిసరి.. జర జాగ్రత్త.

**టి మీడియా, నవంబరు 5,హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో నిత్యం ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వాహనదారులు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. హైదరాబాద్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కూడా హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం కారణంగా వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సిటీలో ఈ రోజు నుంచి(మంగళవారం) తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. హెల్మెట్ ధరించకుండా బైక్ డ్రైవింగ్ చేస్తే రూ. 200 జరిమానా విధించనున్నారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేసే వారికి రూ. 2 వేలు జరిమానా విధించనున్నారు. ఈ నిబంధనలు నేటి నుంచి అమలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇక పబ్ల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. మొత్తానికి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు కఠిన చర్యలు అమలు చేస్తున్నారు.

# ఉదయం విద్యాలయం..రాత్రి మద్యాలయం

**టి మీడియా, నవంబరు 5,దేవిపట్నం (ఏఎస్ఆర్ జిల్లా)):**





అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలంలో బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఆ మద్యం సీసాలను అక్కడే పగులకొట్టి పడేయటం మద్యం సేవించిన వారికి పరిపాటిగా మారిందని ప్రజలు, మహిళలు వాపోతున్నారు. దేవిపట్నం మండలంలోని ఇందుకూరుపేట గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉదయం విద్యాలయంగా ఉంటే రాత్రి పూట మాత్రం మద్యాలయంగా మారుతుందనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.మండలంలో ఎక్కడ బడితే అక్కడ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. మద్యం నియంత్రణ, నివారణ ప్రయోజనాలు పెద్దగా కనిపించడం లేదు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బహిరంగ ప్రదేశాల్లోనే తరచూ మద్యం సేవిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. గతం కన్నా ఇప్పుడు విచ్చలవిడిగా పొలాల్లోని చెట్ల కింద, కాల్వకట్టలపైన, చెరువు గట్టుల పైన, వారధుల వద్ద మరీ ముఖ్యంగా ఇందుకూరుపేట హైస్కూల్ గ్రౌండ్లో మద్యం సేవిస్తున్నారు. ఇలా సేవించిన మద్యం సీసాలను, సారా ప్యాకెట్లను, తాగేసిన ప్లాస్టిక్ గ్లాసులను ఇతర వ్యర్థాలను అక్కడే పడేసి వెళుతున్నారు.

**అడ్డగా పాఠశాల క్రీడా ప్రాంగాణం**
ఇందుకూరు పేట, చుట్టు ప్రక్కల గ్రామాల తాగుబోతులకు, మద్యం బాబులకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం అడ్డగా మారింది. ఉదయం పాఠశాల నడుస్తుండుగా సాయంత్రం విద్యాలయం ముగిసిన అనంతరం రాత్రివేళల్లో ఈ పాఠశాల ఆట స్థలంలో మద్యంబాబులు మందు కొడుతూ చిందులేస్తూ సీసాలను పగులగొట్టడంతో మద్యాలయంగా మారుతుంది. విద్యార్థులు మరుసటి రోజు వచ్చేసరికి ఆట స్థలం అంతా మద్యం సీసాలతో దర్శనమిస్తూ విద్యార్థులు నడవడానికి, ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులకు ఆట ఆడుకునే సమయంలో కాళ్ళలో సీసా పెంకులు గుచ్చుకుని ఆసుపత్రుల పాలైన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి.

**రైతన్నలతో పాటు మహిళల అవస్థలు**
మందుబాబులు విద్యాలయాలనే కాదు అన్నం పెట్టే అన్నదాతల పొలాలను సైతం వదలడం లేదు. పరిసర ప్రాంత పొలాల్లో మద్యం సేవించి అక్కడే సీసాలు పగులకొడుతుండటంతో పొలాలకు పోయే రైతులు, మహిళలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగులగొట్టిన సీసా పెంకులు ప్రమాదకరంగా ఉండి కాళ్ళకు గుచ్చుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్టల్లోనూ కుంటల్లోనూ, పొలంలోనికి వెళ్లే మార్గాల్లో సీసాలు పగులగొట్టి వేయటం వలన రైతులు, కూలీలు, గొర్రెలు, పశువుల కాపరులు, ఎక్కడ గాజు సీసాలు ఉంటాయోనన్న భయంతో తిరగాల్సిన పరిస్థితి వచ్చింది.

**ఏదైనా అంటే గొడవకు వస్తున్నారు**
బహిరంగా ప్రదేశాల్లో, పాఠశాల అవరణలో పంట పొలాల్లో మద్యం తాగవద్దని మందు బాబులకు చెప్పినా, ఏదైనా అన్నా వెంటనే అన్న వారి మీదకు, చెప్పిన వారికి ఎదురుతిరిగి గొడవకు వచ్చి వాదనలు పెట్టుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ ప్రదేశాల్లో మద్యం తాగకుండా నివారించడానికి చేపట్టే చర్యలు అంతంత మాత్రమే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి బహిరంగ ప్రదేశాల్లో, పాఠశాల క్రీడా ప్రాంగణంలో మద్యం తాగే వారిని నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# వరి దిగుబడిలో తెలంగాణా రికార్డ్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టి మీడియా, నవంబరు 5,హైదరాబాద్ బ్యూరో:**



వరి దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం రికార్డు సృష్టిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. అయితే, భారతదేశం మొత్తం మీద ఎన్నడూ రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి రాలేదని స్పష్టం చేశారు.మంగళవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్తో పాటు లోక్సభ, పాలక మండలి సభ్యులు, మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ%ా% దాన్యంకొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. 60.80 లక్షల ఎకరాలలో ప్రభుత్వం అంచనా వేస్తున్న దిగుబడిలో 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. అందులో 47 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలుగా,44 లక్షలు దొడ్డు రకం ఉంటాయన్నారు.ఖరీఫ్ నుండి సన్నాలకు బోనస్ గా క్వింటా ఒక్కింటికి రూ.500 ప్రకటించిన నేపద్యంలో రైతులు సన్నాల వైపు మొగ్గు చూపరన్నారు. దిగుబడిలో సన్నాలు 47 లక్షల అంచనాయో ఇందుకు నిదర్శనమన్నారు. ఈ మొత్తం కొనుగోలుకు గాను 30 వేల కోట్లు అవుతుందన్నారు.ప్రభుత్వం ఇప్పటికే 20 వేల కోట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. పరిస్థితులను బట్టి అప్పటికప్పుడు అదనంగా నిధులు విడుదల చేసేందుకు సిద్దంగా ఉన్నమన్నారు. ఈ నేపథ్యంలో దాన్యం కొనుగోలు విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.అదే సమయంలో రైతులు అయోమయంలో పడకుండా ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగంలో అవగాహన కలిపించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులకు సూచించారు. కొనుగోలులో ఎక్కడా రాజీ పడేది లేదని ముమ్మాటికీ ఇది రైతు పక్ష పాత ప్రభుత్వమని, రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు.

# రైతులు ఆర్థికంగా బలపడాలి

- సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
- ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**టి మీడియా, నవంబరు 5,వేములవాడ:**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పత్తి రైతులు ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి, సంకేపల్లి, కోనరావు పేట మండలం సుద్దాలలో ఏర్పాటుచేసిన సి.సి.ఐ. పత్తి కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లు సోమవారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయించవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే 200 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపెరల్ పార్క్ వద్దన్న గోదాములను పరిశీలించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. మిగతా రైతులకు కూడా సాంకేతిక సమస్యలతో రుణమాఫీ నిలిచిపోయిన వారి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. జిల్లాలో పత్తి పండించిన రైతులు 8 నుంచి 12 శాతం తేమతో తమ పరిధిలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి విక్రయించాలని పేర్కొన్నారు.పత్తి క్వింటాల్ కు రూ.7,521, అలాగే తిమ శాతం 8 నుంచి 12 శాతం లోపు ఉన్న పత్తికి రూ.7,200 నుంచి రూ.7,445 మద్దతు ధరగా సీసీఐ నిర్ణయించిందని తెలిపారు. దీంతో రైతులకు తూకం విషయంలో అలాగే డబ్బుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. అలాగే ఇల్లంతకుంట మండలంలో సీసీఐ ఆధ్వర్యంలో రెండు పత్తికొండ కేంద్రాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతులు రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలలోని మట్టి పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, ఆర్డీవో రాజేశ్వర్, ఎమ్మార్వో మహేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ ఊరడి రాజిరెడ్డి, నాయకులు ఎర్రం రాజు, జడల శ్రీనివాస్ , ప్రభాకర్ రెడ్డి, వస్తాది కృష్ణ ప్రసాద్ గౌడ్,సిసిఐ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.25వేలు ఆర్థికం సాయం అందజేత

- మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు



**టీ మీడియా, నవంబర్ 5, కూసుమంచి**
మండలంలోని గంగబండ తండ గ్రామానికి చెందిన బానోతు వీరు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వీరు కుటుంబ సభ్యులకు పదో తరగతి 2005 బ్యాచ్కు చెందిన వీరు తోటి స్నేహితులు ఆర్థిక సాయం మంగళవారం అందజేసి స్నేహభావాన్ని చాటుకున్నారు. వీరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్థిక సాయంగా రూ.25వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరు పదో తరగతికి చెందిన స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ అధికారి కు ఘన సన్మానం

**టి మీడియా, నవంబరు 5,రామగిరి :**



సింగరేణి ఆర్ జి-3 ఏరియాలోని ఓసీపీ -1బేస్ వర్కుషాప్ ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ జనరల్ మేనేజర్ గా పదోన్నతిపై కార్పొరేట్ ఎస్టేట్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా తోటి అధికారులు, కార్మిక సంఘాలు ఉద్యోగులందరూ ఘనంగా సత్కరించారు. వక్తలందరూ రాధాకృష్ణ సేవలు కొనియాడారు. సీనియర్ పీఓ వద్లకొండ సునీల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఓఎం ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, హెచ్ఓడి జివి సత్యనారాయణ, ఇతర అధికారులు నాయకులు గడ్డం తిరుపతి, ఎనగందుల సదానందం, నక్క రమేష్, నరిమెట్ల శ్రీనివాస్, జక్కుల దామోదర్ రావు,పంజాల వెంకటేశ్వర్లు, కాంతాల కిషన్ రెడ్డి, తుంగపిండి ఆనంద్, వర్కమెన్ ఇన్స్పెక్టర్లు సేఫ్టీ మైన్ కమిటీ మెంబెర్స్ కాంట్రాక్టు కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కుప్పకూలిన బుల్లెట్ ట్రైన్ అండర్ కన్స్ట్రక్షన్ బ్రిడ్జి

**టి మీడియా, నవంబరు 5,గుజరాత్ :**లోని ఆనంద్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రతిష్ఠాత్మక బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి మంగళవారంనాడు కుప్పకూలింది. శిథిలాల కింద పలువురు కార్మికులు చిక్కుకోవడంతో స్థానిక అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కుప్పకూలిన సమాచారం తెలియగానే ఆనంద్ పోలీసులు, బ్రిగేట్ అధికారులు ఘటనా స్థలికి చేరుకుని ముమ్మర సహాయక చర్చలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కకున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఇద్దరు కార్మికులను రక్షించారని, మరో ఇద్దరు శిథిలాల కింద చిక్కుకున్నారని ప్రాథమిక సమాచారం. కాగా, మహి నది వద్ద బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు స్థలంలో కాంక్రీట్ బ్లాక్ల మధ్య ముక్కురు కార్మికులు చిక్కుకుపోయారని, క్రేన్లు, ఎక్స్కవేటర్లతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని 'నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్' సామాజిక మాధ్యమం "ఎక్స్"లో తెలిపింది. ఒక కార్మికుడిని కాపాడి ఆస్పత్రికి తరలించినట్టు తెలిపింది. కాగా, నిర్మాణంలో ఉన్న వంతెన కుప్పకూలడంపై అధికారులు విచారణ ప్రారంభించారు. నిర్మాణ సంబంధిత కారణాల వల్లే ప్రమాదం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నప్పటికీ, పూర్తి విచారణ అనంతరమే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ముంబై-అహ్మదాబాద్ను కలిపే ఈ హైప్రొఫైల్ బుల్లెట్ ప్రాజెక్టులో భాగంగానే ఈ వంతెన నిర్మాణం జరుగుతోంది. భారతదేశ రైల్వే చరిత్రలోనే రివల్యూషనరీ ప్రాజెక్టుగా ఈ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును భావిస్తుండగా, భూసేకరణకు సంబంధించిన పలు వివాదాలతో సహా అనేక సవాళ్లతో నిర్మాణంలో జాప్యం జరుగుతూ వస్తోంది.



# ధాన్యం కొనుగోలు చేయాలి

**- మెదక్-చేగుంట రహదారిపై రాస్తారోకో**

**టి మీడియా, నవంబరు 5,చిన్నశంకరంపేట:**వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం కొరివిపల్లి కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చినా కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోడ్డుపై ధాన్యం పోసి బైటాయించారు. వరి కోతలు కోసి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు ప్రారంభించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులు తీర్చలేక, కోత మిషన్లకు డబ్బులు కట్టలేక పోతున్నామని వాపోయారు. పండించిన పంటలో చారాన వంతు టాపర్ల కిరాయి చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. కాగా, రైతుల ఆందోళనతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది.